క్లుప్తంగా...

'మోదీకో హటావో.. దేశ్‌కో బచావో'

శంషాబాద్: 'మోదీకో హటావో. దేశ్‌కో బచావో' నినాదంతో సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని కార్పొరేట్ వ్యవస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. మోదీ పాలనలో సామాన్యుల జీవితం దుర్భరంగా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడమే లక్ష్యంగా కేంద్ర సర్కారు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావు, పర్వతాలు, సయ్యద్ అఫ్సర్, జైపాల్‌రెడ్డి, బాబురావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీకి సర్కారు బాధ్యత వహించాలి

శంషాబాద్: పేపర్ లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర సర్కారు కూడా తప్పకుండా బాధ్యత వహించాల్సిందేనని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఏబీవీపీ నగర కార్యదర్శి మనీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ చాకలి మహేష్ మాట్లాడుతూ.. లీకేజీ వ్యవహారంలో పాత్రధారులు, సూత్రధారులను కఠినంగా శిక్షించాలన్నారు. ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు అందరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగొచ్చేవరకు ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, మణికంఠ, శివ, భారత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

'యువత గంజాయికి బానిసగా మారకూడదు'

రాజేంద్రనగర్: యువత గంజాయికి బానిసగా మారకూడదని మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ మధు పేర్కొన్నారు. గురువరం మధుబన్ కాలనీ చౌరస్తాలో ఎస్సై శ్రీలత ఆధ్వర్యంలో దొంగతనాలను నివారించడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సమక్షంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలు తమ సొంత ఊళ్లకు వెళ్తుంటారు. దొంగతనాలు ఎక్కువ జరుగుతుంటాయి కాలనీలో స్థోమత ఉన్న ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

మణికొండ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు ఐటీ సంస్థలు, దాతలు ముందుకు రావాలని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో 196 డ్యూయల్ డెస్క్ టేబుల్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ చైర్మన్ శ్రీనివాస్, అధ్యక్షుడు రాజన్, ప్రధాన కార్యదర్శి పవన్‌ను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయుడు మాంగ్యానాయక్, నాయకులు బీరప్ప, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణానికి సర్వం సిద్ధం

- ముస్తాబైన ఎర్రబోడ బీరప్ప ఆలయం
- నేటి నుంచి 24వ తేదీ వరకు మహోత్సవాలు
- ఏర్పాట్లను పూర్తి చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మహోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

రాజేంద్రనగర్: బీరప్ప స్వామి, కామరాతి అమ్మ వార్ల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మల్లికార్జున స్వామి, బీరప్ప స్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. మహోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈనెల 22న ఉదయం గణపతి హోమం, స్వామి వారి గంగాజేల్తి, గంగాపూజా, స్వామి వారి ఒగ్గు కథ, బీరప్ప గుడి మైలలు తీయుట, 23న, స్వామి వారి కొట్నం శోంకించుట, పుట్ట పూజ, బోనాల ఊరేగింపు, స్వామి వారి ఒగ్గు కథ, 24న బీరప్పస్వామి కామరాతి దేవి కల్యాణం, నాగవెల్లి, అన్నప్రసాద వితరణ, తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేస్తున్నామన్నారు. ఈ మహోత్సవాల్లో హైదర్‌గూడ, అత్తాపూర్, ఎర్రబోడ, ఉప్పర్‌పల్లి, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరు కానున్నారన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



మహోత్సవాలకు సిద్ధమైన బీరప్ప ఆలయం

పట్టాలున్న వారికి స్థలాలు చూపండి



ఎంపీ రంజిత్‌రెడ్డిని కలిసిన పుప్పాలగూడ నాయకులు

మణికొండ: గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 60 గజాల పట్టాలు ఉన్న వారికి స్థలాలను చూపాలని పుప్పాలగూడ వాసులు ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని కోరారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుట్టమీది నరేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వ భూమిలో ఇళ్ల పట్టాలను జారీ చేయగా పక్కనే ఉన్న కొంత భూమి తమదని వారు కోర్టుకు వెళ్లారు. దీంతో సదరు భూమిలో ఇచ్చిన పట్టాల వారికి స్థలాలను చూపలేకపోయారు. ప్రస్తుతం అదే భూమికి ఫెన్సింగ్ వేస్తున్నారని, ఆ పనులను ఆపి 72 మంది పట్టాలు ఉన్న వారికి స్థలాలను చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, అశోక్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పొజిషన్ చూపి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



తహసీల్దార్ చంద్రశేఖర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసైనిలు

రాజేంద్రనగర్: బుద్వేల్ పెద్ద గుట్ట సర్వే నెంబర్ 282, 299లో తమకు కేటాయించిన భూముల్లో మొదట తమకు పొజిషన్ చూపి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ తహసీల్దార్ చంద్రశేఖర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ దళితులు సాగు చేసుకోని జీవనం సాగించేందుకు ఒక్కొక్క కుటుంబానికి 3–4 ఏకరాల భూమిని పంపిణీ చేసిందన్నారు. అయితే ఇప్పుడు కొన్ని కారణాల వల్ల తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకోని ఒక్కో అసైనికి 800 గజాల చొప్పున కేటాయించడం జరిగిందని ఆ స్థలాల విషయంలో తహసీల్దార్ కార్యాలయంలో ల్యాట్రీ(చీటీలు) వేయడబం జరిగిందని ఎవరికి ఏ నెంబర్ వస్తే అదే తమ ప్లాట్ అని చెప్పిన అధికారులు ఇప్పుడు తమకు పొజీషన్ చూపకుండా అసైనిలకు ఫోన్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి పిలిచి రిజిస్ట్రేషన్ చేయమని చెప్పడమేంటని అసైనిలు తహసీల్దార్‌పై ఆవేదన వ్యక్తం చేశారు. మొదట తమకు పొజిషన్ చూపి కన్వెన్షన్ డీడీలు ఏముందో బహిర్గతం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. లేని పక్షంలో రిజిస్ట్రేషన్ చేసే ప్రసక్తే లేదని తెల్చి చెప్పారు.

రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లోని ఎస్ఎం ఎన్‌క్లేవ్ ఓనర్స్ రోడ్స్, తాగునీటి సమస్యల గురించి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ శ్రీలతసురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆయనను గురువారం కలిసి విన్నవిచారు. మెయిన్ రోడ్స్ వెంటనే మరమ్మతులు చేయించాలని అలాగే కాలనీకి తాగునీటి పైప్‌లైన్ వేయాలని కాలనీలో 110 వ్యక్తిగత తాగునీటి కనెక్షన్లు ఇప్పించాలని కోరారు. కాలనీలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి జీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలతో హెచ్.బీమ్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనాథ్, శ్రీకాంత్, శంకర్, కృష్ణారెడ్డి, ప్రశాంత్, సమత, రజిత్, కల, శకుంతల, శ్రీధర్ పాల్గొన్నారు.

వేసవిలో సరిపడినంత నీటిని ఇవ్వండి



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

మణికొండ: వేసవిలో బోర్లు వట్టి పోయి, జలమండలి వారు అరకొరగా నీటి సరఫరా చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి వేసవి కాలం వరకు సరిపడినంత నీటిని ఇవ్వాలని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి సూచించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు శ్రీనివాసనగర్ కాలనీలలో జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి ఆధ్వర్యంలో నీటి కనెక్షన్‌లు, మీటర్ల తనిఖీలను చేపట్టారు. ఆ విషయాన్ని ఆయనకు తెలపటంతో అక్కడకు వెళ్లి అసలే అరకొరగా నీటి సరఫరా చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయటమే కాకుండా పై నుంచి ఇప్పుడు దొంగ కనెక్షన్‌లు అంటూ వేధించటం సబబు కాదన్నారు. గతంలో అవన్నీ గ్రామపంచాయతీ నుంచి సక్రమంగానే కనెక్షన్‌లు తీసుకున్నారన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం నాటి నీటి రిసిప్ట్‌లు ఇప్పుడు చూపాలనటం పద్ధతి కాదన్నారు. రిసిప్ట్ చూపని వారు కొత్త కనెక్షన్‌ల పేరుతో లక్షల రూపాయలు చెల్లించాలంటే సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం ఉన్న కనెక్షన్‌ల వరకు క్యాన్ నెంబర్‌లను జారీ చేసి కొత్తగా వచ్చే కనెక్షన్‌లకు జలమండలి కొత్త రూల్స్‌ను పాటించాలన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలను వేధించవద్దన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో జలమండలి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని కాలనీవాసులు పేర్కొన్నారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జె.సిద్దప్ప, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సి.బీరప్ప, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబురావు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్ సస్పెన్షన్



మేనేజర్ మల్లారెడ్డి

మణికొండ: మరో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని, తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని భార్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటంతో మణికొండ మున్సిపల్ మేనేజర్ మల్లారెడ్డిని శాఖాపరమైన చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు. కొన్ని సంవత్సరాల నుంచి తనను పట్టించుకోవటం లేదని, మరో ప్రభుత్వ మహిళా ఉద్యోగితో వేరు కాపురం పెట్టాడని ఆయన భార్య అనేక సార్లు ఫిర్యాదులు చేసింది. అందులో భాగంగా ఎట్టకేలకు అతనిపై చర్యలు తీసుకున్నారని మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ తెలిపారు. ఆయన స్థానంలో మేనేజర్‌గా జూనియర్ అసిస్టెంట్ లక్ష్మిని నియమించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, సోమవారం నుంచి ఆమె విధుల్లో చేరుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇక్కడే పనిచేసిన మేనేజర్ పవన్‌కుమార్ ఇలాంటి ఆరోపణలతోనే అకస్మాత్తుగా బదిలీకి గురికాగా అతని స్థానంలో వచ్చిన మల్లారెడ్డి సైతం అదే ఆరోపణలతో సస్పెండ్‌కు గురికావటం పట్ల స్థానికులలో చర్చకు దారి తీసింది.

బ్లడ్ గ్రూప్ పరీక్షలు

శంషాబాద్: త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరీ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. సెయింట్ సావియో పాఠశాల విద్యార్థులకు గురువారం రక్త నమునాలు తీసుకుని వారి గ్రూప్‌లను గుర్తించి వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, ట్రస్టుసభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు



గోపయ్యను కలిసి సమస్యలు వివరిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ మహేందర్‌గౌడ్ విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. గురువారం రాజేంద్రనగర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎల్.గోపయ్యను కలిసి పలు విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో 22 డివిన్లకు కొత్త ఎలక్ట్రిక్‌పోల్, వైరింగ్, సంబంధిత పనుల కోసం రూ.90 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. ఆ నిధులు మంజూరు చేసి 8 నెలలు కావస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు ఇంత వరకు పనులు మొదలు పెట్టలేదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు వైర్లకు తగిలి మంటల చెలరేగుతున్నాయని సూచించారు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది చెట్ల కొమ్మలని తొలగించి ప్రమాదాలు కాకుండా దిమ్మలను కట్టిన చోట, లో ఓల్టేజీ ఉన్న ప్రాంతాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

టాటా గ్రూప్ కమ్యూనికేషన్స్ సహకారంతో పార్కు అభివృద్ధి



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ శ్రీ లక్ష్మీనగర్ పార్కులో బంజారాహిల్స్ తాజ్ హోటల్ గ్రూప్ టాటా కమ్యూనికేషన్స్ సహకారంతో పార్కును దత్తత తీసుకోని డెవలప్‌మెంట్ పనులను ప్రారంభించారు. వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకోని పార్కులో పెయింటింగ్, క్లీనింగ్, మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హోటల్ సిబ్బంది మాట్లాడుతూ.. తాజ్ హోటల గ్రూప్ గతంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందన్నారు. ఈసారి వరల్డ్ ఎర్త్ డేను పురస్కరించుకోని స్థానికుల విజ్ఞప్తి మేరకు లక్ష్మీనగర్ పార్కును డెవలప్‌మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తమ కాలనీ డెవలప్‌మెంట్ కోసం తాజ్ హోటల్ ముందుకు రావడం సంతోషకరంగా ఉందని, టాటా కమ్యూనికేషన్స్, తాజ్ హోటల్ యాజమాన్యానికి కాలనీ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ సీతారామస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ప్రభాకర్, ట్రెజరర్ మూర్తి, ఆర్గనైజర్ నవీన్‌కుమార్, విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చినజీయర్‌స్వామికి సన్మానం



రాజేంద్రనగర్: త్రిదండి చిన జీయర్ స్వామికి విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులను అందుకున్న శుభ సందర్భంగా స్వామిని ఆత్మీయంగా సత్కరించారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకొని ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన స్వామి బుధవారం తిరిగి వచ్చారు. గురువారం విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు ముచ్చింతల్‌లని స్వామి ఆశ్రమంలో ఆత్మీయంగా కలిశారు. స్వామి ధార్మిక, సామాజిక సేవలను భారత ప్రభుత్వం గుర్తించి అవార్డు అందజేయడం గొప్ప విషయమని విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యకారిణి సభ్యులు రాఘవులు అన్నారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు లక్ష్మీశేఖర్, పగుడాల బాలస్వామి, మూర్తి, పతంజలి ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రావు, సురేష్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలి



రాజేంద్రనగర్: ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి వెల్లడించారు. అత్తాపూర్ డివిజన్‌లో బూత్ సశక్తికరణ సమావేశాన్ని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. అన్ని బూతుల అధ్యక్షుడు శక్తికేంద్రాల ఇన్‌చార్జులు విస్తారక్‌లు రాష్ట్రపతి ప్రసంగ ప్రముఖ్‌లు క్షేత్రస్థాయిలో పని చేస్తూ ఉన్న ప్రముఖ్లను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈనెల 23న చేవెళ్ల పార్లమెంట్‌లో నిర్వహించే పార్లమెంట్ ప్రవాస్ యోజన చలో చేవెళ్ల కార్యక్రమంలో బీపీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా కదలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ విస్తారక్ శ్రీధర్, అసెంబ్లీ విస్తారక్ మూబుముదిరాజ్, రాచూరి రాజశేఖర్, నల్లింగ్ రమేష్, సులిగె వెంకటేష్, జయానంద్‌రెడ్డి, సాయియాదవ్ పాల్గొన్నారు.